# గ్రామ పంచాయతీ వేలం పాటల నిర్వహణ







జి. రాజ్య లక్ష్మి, జి. సత్యవాణి, సి.హెచ్ బాల వసుధర్

ఫాకల్టీ మెంబర్స్, విస్తరణ శిక్షణా కేంద్రం,

శ్రీకాళహస్తి, సామర్లకోట, బాపట్ల

# ఆదాయాన్నిచ్చే ఆస్తుల వేలం

**దీర్ఘకాలికమైనవి (1 నుండి 3సం.)**

1. రోజువారీ లేదా వారపు సంత/మార్కెట్లు
2. పశువధశాల లేదా కబేళ
3. బండ్ల స్టాండులు
4. చెట్ల ఫలసాయం
5. చేపల చెరువులు
6. ఫెర్రీలు (రేవులు)
7. షాపింగ్ కాంప్లెక్సులు
8. పచ్చగడ్డి

**తాత్కాలికమైనవి**

1. పండుగలు & ఉత్సవాలు
2. పాత వస్తువులు
3. ఎండిపోయిన/పడిపోయిన చెట్లు
4. కంపోస్టు
5. మంచినీటి చెరువులలో స్వాభావికంగా పెరిగిన చేపలు
6. జప్తు చేయబడిన వస్తువులు
7. చెత్త చెదారాలు మొIIవి

# వేలం పాటలు

- 3వ పెద్ద ఆదాయ మార్గం

---

- గ్రామ పంచాయతీకి గల ఆదాయాన్నిచ్చే ఆస్తులను మరియు నిరర్ధకంగా పడియున్న వస్తువులపై హక్కును వేలం వేయుట ద్వారా లీజు లేదా కౌలుకిచ్చుట
- ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం, 1994 నందలి సెక్షన్లు – 57 (ఫెర్రీలు), 104 & 112 (మార్కెట్లు), 115 (బండ్ల స్టాండులు), 117 & 118 (కబేళా), పండుగలు & ఉత్సవాలు
- సెక్షన్ -145 ఫీజుల వసూలు గుత్తకిచ్చు అధికారం

# మార్కెట్లు పాటలు: సెక్షన్ – 104 & 112

మార్కెట్: ఒక నిర్ణీత స్థలంలో ప్రజలకు అవసరమయ్యే అన్ని వస్తువుల క్రయ, విక్రయాలు జరిగే ప్రాంతం.

- ప్రభుత్వ మార్కెట్లు – వేలం
- ప్రైవేటు మార్కెట్లు - లైసెన్సు



గ్రామ పంచాయతీ ఆమోదంతో ప్రభుత్వ మార్కెట్లలో వసూలు చేసుకొనవలసిన రేట్ల పట్టిక తయారీ

- సరుకులు పేర్చి విక్రయించే హక్కు కల్పించినందుకు
- దుకాణాలు, స్టాళ్ళు ఉపయోగించుకున్నందుకు
- విక్రయించే సరుకులను తీసుకువచ్చిన వాహనాలకు
- బ్రోకర్లు, కమిషన్ ఏజంట్లు, తూనికలు, కొలతలు చూసేవారి లైసెన్సు ఫీజులు

# కొనసాగింపు...

మార్కెట్లో విక్రయించేందుకు తీసుకువచ్చిన పశువులు, జంతువులపై ఫీజు (జి.ఓ.ఎం.ఎస్.నెం. 668 తేదీ: 26.10.1995)

- గుర్రం, ఎద్దు, దున్న, ఆవు మరియు గేదె 1కి – రూ.5/-
- గొర్రె, మేక, పంది మరియు ఇతర చిన్న సైజు పెంపుడు జంతువులు – రూ. 2/-
- గ్రామ పంచాయతీ జంతువులకు నీరు, నీడ కొరకు ఆశ్రయం, జబ్బు పడిన జంతువులకు చికిత్స కొరకు మందులు ఏర్పాటు చేయాలి
- సొమ్ము చెల్లించిన మీదట పశుగ్రాసాన్ని గ్రామ పంచాయతీ ఏర్పాటు చేయాలి

# బండ్ల స్టాండు: సెక్షన్ - 115

గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసిన జనులు దిగే స్థలం లేక బండ్ల స్టాండు.



- ప్రభుత్వ బండ్ల స్టాండు – వేలం
- ప్రైవేటు బండ్ల స్టాండు - లైసెన్సు

బండ్ల స్టాండు స్థలం యొక్క సర్వే నెంబరు, విస్తీర్ణం, వర్గీకరణ మరియు చుట్టూ ప్రక్కల గల ఇతర భూముల వివరాలు, విధించబడు రుసుముల సమాచార ప్రచురణ.

గ్రామ పంచాయతీ ప్రయాణీకులకు, వాహనాలకు నీడ, త్రాగునీటి సౌకర్యం మొIIవి ఏర్పాటు చేయాలి.

# బండ్ల స్టాండు – రేట్ల వివరాలు


జి.ఓ.ఎం.ఎస్.నెం. 67, తేదీ. 07.02.1996.

| క్ర. సం. | వివరము | గరిష్టరేటు (రోజుకు) | |
|---|---|---|---|
| | | సౌకర్యాలు ఏర్పాటుచేయనపుడు | సౌకర్యాలు ఏర్పాటు చేసినపుడు |
| 1. | చేతితో లాగుబడు వాహనం | 20 పైసలు | 50 పైసలు |
| 2. | ఒకటి లేక ఎక్కువ జంతువులచే లాగుబడు బండీ లేక వాహనం | 25 పైసలు | 50 పైసలు |
| 3. | మోటారు వాహనానికి | 75 పైసలు | 1.00 రూ. |
| 4. | గుర్రం, గాడిద, ఎద్దు, ఆవు లేక దున్నపోతు ఒకటికి | 20 పైసలు | 50 పైసలు |

# పశువధశాల: సెక్షన్ - 117

విచక్షణారహితంగా సాగే జంతువధను నియంత్రించే అధికారం స్థానిక ప్రభుత్వాలకు ఉంది.

పబ్లిక్ కబేళాల కొరకు స్థలం ఏర్పాటు – వేలం/ కౌలు (జి.ఓ.ఎం.ఎస్.నెం. 65 తేదీ: 05.02.1996)




- షెడ్ల ఏర్పాటు
- ప్రహరీ గోడ నిర్మాణం
- ఆరోగ్యకరమైన వాతావరణం, డాక్టరు నియామకం

పశువధ శాలలో వసూలు చేయబడు అద్దెలు, రుసుముల వంటి రేట్లను గ్రామ పంచాయతీయే నిర్ణయించాలి.

# చెట్ల ఫలసాయం
# (జి.ఓ.ఎం.ఎస్ నెం. 76 తేదీ: 13.03.2001)

- కనీస ధరను, మార్కెట్టులో అటువంటి ఫలసాయానికి గల ధరను 70% గా నిర్ణయించాలి.



- ప్రతిపాదనలను ఆమోదం కొరకు జిల్లా పంచాయతీ అధికారికి పంపించాలి
- వేలం పాటలో పాల్గొను వ్యక్తులు కనీస ధరలో 25% ధరావత్తుగా చెల్లించాలి.
- చెట్ల ఫలసాయం విషయంలో 7.5% వార్షిక పెంపుదలపై మరో 2 సంవత్సరాలకు కౌలును పునరుద్ధరించవచ్చును.

# కొనసాగింపు...

బ్రతికి ఉన్న చెట్లను తొలగించవలసిన సందర్భంలో విధిగా RDO వారి అనుమతి తీసుకోవాలి

పడిపోయిన, కుళ్ళిపోయిన చెట్ల విషయంలో అటవీశాఖ యొక్క ధీకృత అధికారి వారి అంచనాలు తప్పనిసరిగా పొందవలెను.

వాల్టా యాక్ట్  నియమాలు, నిబంధనల ప్రకారం పై అధికారుల అనుమతులు తప్పనిసరిగా పొందవలెను.

# చేపల చెరువులు



- ✓చిన్న తరహా నీటి పారుదల సౌకర్యాన్ని అందించే నీటి వనరులన్నీ గ్రామ పంచాయతీ ఆధీనంలోనే ఉంటాయి.
- ✓రజకులకు ప్రత్యేకించిన చెరువులు - కౌలు – రజక సంఘం – లేనిచో వేలం
- ✓మిగిలిన చెరువులు – కౌలు – మత్స్య సహకార సంఘాలు – లేనిచో వేలం.
- ✓మైనర్ ఇరిగేషన్ చెరువులు – 25 నుండి 200 ఎకరాలు – కౌలు- స్థానిక గిరిజన సంఘాలు
- ✓కనీస ధరకు కౌలు – గ్రామ పంచాయతీ రాటిఫికేషన్

# కొనసాగింపు...

చేపల చెరువులు వేలం వేసే సందర్భంలో కనీస ధర పొందుటకు దిగువ తెల్పిన విధంగా సరాసరి ఆదాయాన్ని తీసుకోవాలి.

- గత 3 సంవత్సరాల సరాసరి ఆదాయం – ప్రతి సంవత్సరం వేలం నిర్వహించినచో
- గత 6 సంవత్సరాల సరాసరి ఆదాయం – 2 సంవత్సరాలకు ఒకసారి వేలం నిర్వహించినచో
- గత 9 సంవత్సరాల సరాసరి ఆదాయం – 3 సంవత్సరాలకు ఒకసారి వేలం నిర్వహించినచో

చేపల చెరువులకు కనీస ధర నిర్ణయించు కమిటీ సభ్యులు:

- సర్పంచ్ లేదా ప్రత్యేకాధికారి, MPDO, FDO, DLPO.

# కొనసాగింపు...

జి.ఓ.ఎం.ఎస్.నెం. 343 తేదీ: 10.04.1978 ప్రకారం చెరువులు సొసైటీ వారికి కేటాయించాలి అంటే....

సొసైటీ సంబంధిత రికార్డులు అనగా....

- బైలాలు, ఆడిట్ నివేదికలు
- సొసైటీ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ కాబడినదీ, లేదా డీ ఫంక్ట్ అయినదీ??
- పంచాయతీ కార్యదర్శి పరిశీలించాలి.

డీ ఫంక్ట్ అయిన సొసైటీలకు చెరువులు కేటాయించరాదు.

# ఫెర్రీలు (రేవుల నిర్వహణ) సెక్షన్ - 57

- జి.ఓ.ఎం.ఎస్.నెం. 87 తేదీ: 13.03.2000

---

- ప్రజలు కాలువ ఒక ఒడ్డు నుంచి మరో ఒడ్డుకు చేరటానికి ఫెర్రీలను ఉపయోగిస్తారు.
- గ్రామ పంచాయతీ మరియు మండల పరిషత్ అధికార పరిధిలో ఫెర్రీ ఉన్నపుడు జాయింట్ కమిటీని ఏర్పాటు చేయాలి.
- గ్రామ పంచాయతీ జాయింట్ కమిటీ సభ్యులు: సర్పంచ్, ఎంపిటిసి, నామినేటెడ్ వోటర్ మరియు EO (PR&RD)
- ఫెర్రీ నిర్వహణా వ్యవహారాలు – జాయింట్ కమిటీ



# వేలం పాటల ప్రక్రియ

గ్రామ పంచాయతీ తీర్మానం ద్వారా ఆమోదం – గతంలో వేలం నిర్వహించబడుతున్న ఆస్తులు లేదా క్రొత్తగా వేలం వేయదలచుకున్న ఆస్తులు

కనీస ధర నిర్ణయమునకు సెట్మెంట్ తయారీ

- వేలం వేయదలచుకున్న ఆస్తి వివరాలు (సర్వే నెం, విస్తీర్ణం)
- వేలం పాట కాల పరిమితి, గత మూడు సంవత్సరాల ఆదాయపు వివరాలు
- మార్కెట్ విలువ అంచనాలు (క్రొత్తగా వేలం వేయదలచుకున్న ఆస్తులు)
- ప్రస్తుతం వచ్చే ఆదాయం తాలూకు అంచనా

# కొనసాగింపు...

వేలం పాట తేదీని, పాటకు హాజరు కావలసిన అధికారితో కలిసి నిర్ణయించుట

తదనుగుణంగా వేలం పాట నోటీసును తయారు చేయుట

వేలం పాట షరతులను గ్రామ పంచాయతీకి నష్టం వాటిల్లకుండా మరియు పాట మొత్తాల వసూళ్లకు ఇబ్బంది కలుగకుండా తయారు చేయాలి.

వేలం పాట నోటీసును ప్రచురించుట

- నోటీసు బోర్డు, పాత పాటదారులు, టాం, టాం ద్వారా
- వేలం వేయబోతున్న ఆస్తి విలువ ఎక్కువగా ఉన్న సందర్భాలలో గ్రామ పంచాయతీకి ఆదాయ వనరులు పెంపొందించుకొనుటకు – వార్తా పత్రికలలో ప్రకటన

# వేలం పాటలకు హాజరు కావలసిన అధికారులు

- కనీస ధర రూ.25,000/-లకు తక్కువగా ఉన్నపుడు -EO(PR&RD)
- కనీస ధర రూ.25,000/- ల పైన రూ.1.00 లక్ష లోపు ఉన్నపుడు – డివిజనల్ పంచాయతీ అధికారి
- కనీస ధర రూ.1.00 లక్ష పైన ఉన్నపుడు – జిల్లా పంచాయతీ అధికారి.
- ఒకవేళ పై అధికారులు వేలంపాటకు హాజరు కాకపోతే పాట నిర్వహించబడిన 7 రోజుల లోపు ఆమోదం పొందాలి.

# వేలం పాట నిర్వహించు రోజు

పాటకు హాజరైన పాటదారుల నుండి/ కు...

- నిర్ణీత ధరావత్తు మొత్తమును కట్టించుకొనుట
- పాటదారుల నుంచి వేలం వేయబడుతున్న ఆస్తి విలువ ఆధారంగా (పాటదారు నుంచి పాట మొత్తం వసూలు చేయడానికి వీలుగా) సాల్వెన్సీ సర్టిఫికెట్లను తీసుకొనుట
- పాట షరతులను (టెండరును దాఖలు చేయుటతో) చదివి వినిపించుట

# కొనసాగింపు...

- వేలం పాటల రిజిష్టరులో పాట షరతులకు అంగీకరించినట్టుగా సంతకాలు తీసుకొనుట
- పాట బకాయిలు ఉన్నవారిని వేలం పాటలలో పాల్గొననివ్వకుండుట.
- అధీకృత అధికారి హాజరు అయిన తర్వాత వేలం పాటను నిర్వహించుట
- వేలం పాట ముగిసిన అనంతరం హెచ్చు పాటదారుతో వేలం పాటల రిజిష్టరులో సంతకం తీసుకొనుట

# కొనసాగింపు...

- వేలం పాటకు 2, 3 స్థానాలలో ఉన్న వ్యక్తులచే వేలం పాటల రిజిష్టరులో సాక్షి సంతకాలు తీసుకొనుట
- హెచ్చు పాటను వేలం పాటకు హాజరైన అధీకృత అధికారి ధృవీకరించుట.
- వేలం పాట వివరాలను ఆమోదం కొరకు గ్రామ పంచాయతీ సమావేశంనందు ఉంచుట.
- కనీస ధర లేదా అంత కంటే హెచ్చు పాట రానప్పుడు వేలం పాటను వాయిదా వేయుట.

# గ్రామ పంచాయతీ ఆమోదం అనంతరం

- వేలం పాటను ఖరారు చేసినట్టు, చెల్లించవలసిన పాట మొత్తం, చెల్లించవలసిన వాయిదాలు మరియు అగ్రిమెంట్ వివరాలను పొందుపరస్తూ పాటదారునికి నోటీసు జారీ చేయాలి.
- వేలం పాటకు ముందుగా చెల్లించిన ధరావత్తుతో కలిపి పాట మొత్తంలో 1/4వ వంతు లేదా మూడు నెలల వాయిదాలను ముందుగా కట్టించుకోవాలి.
- పాట షరతులు, హెచ్చు పాట మొత్తం, వేలం పాట కాలపరిమితి, చెల్లించవలసిన వాయిదాలు, అపరాధ రుసుములు మొదలైన విషయాలతో అగ్రిమెంట్ తయారు చేయించి పాటదారునితో సంతకం తీసుకుని వేలం పాటల ఫైల్లో భద్రపరచాలి.

# కొనసాగింపు...

- వేలం పాటను గ్రామ పంచాయతీ ఆమోదించిన 15 రోజులలోగా అగ్రిమెంట్ వ్రాయించి రిజిష్టరు చేయించవలెను.
- పాటదారు అగ్రిమెంట్ వ్రాయుటకు విముఖత చూపించినపుడు హెచ్చు పాట మొత్తంపై 3% స్టాంప్ డ్యూటీని వసూలు చేసి, సదరు మొత్తంతో స్టాంపులు కొని అగ్రిమెంట్ తయారుచేయించవలసిన బాధ్యత పంచాయతీ కార్యదర్శిపై ఉంటుంది.
- మిగిలిన పాట మొత్తాన్ని డిశంబర్ నెలతో అంతం అయ్యేలా 9 వాయిదాలలో వసూలు చెయ్యాలి.
- వేలం పాటను మరోకరికి బదిలీ చేయరాదు.

# వేలం పాటపై టెండరు దాఖలు చేయుట

- వేలం పాట జరిగిన తర్వాత పాట మొత్తంపై ఎవరైనా టెండరు దాఖలు చేయవచ్చు.
- టెండరు దాఖలు చేయవలసిన మొత్తాన్ని, సమయాన్ని గ్రామపంచాయతీ వేలం పాట షరతులలో పొందుపరచాలి. (ఉదా: వేలం పాటపై 10 – 25%, సమయం 24 గం. నుండి 48గం.ల లోపు)
- నిర్ణీత పాట తేదీన టెండరు దాఖలు చేసిన వ్యక్తి నుండి ధరావత్తు మరియు సాల్వెన్సీ సర్టిఫికెట్ తీసుకోవాలి.
- నిర్ణీత పాట తేదీన టెండరు దాఖలు చేయబడిన మొత్తం నుండి వేలం పాటను ప్రారంభించాలి.

# వేలం పాటలు – రికార్డుల నిర్వహణ

- వేలం పాటలకు సంబంధించిన మొత్తం ఫైలు – అనగా కనీస ధర ప్రతిపాదనలు, ఆమోదింపబడిన కనీస ధర ఉత్తర్వులు, వేలం పాట నోటీసులు, పాట షరతులు, గ్రామ పంచాయతీ తీర్మానం, పాట ఖరారు నోటీసులు, అగ్రిమెంటు మొదలైన వాటితో కూడిన ఫైలు
- వేలం పాటల రిజిష్టరు
- మిసిలేనియస్ డిమాండ్ రిజిష్టర్
- అరియర్ డిమాండ్ రిజిష్టర్

# వేలం పాటల నిర్వహణలో పాటించవలసిన జాగ్రత్తలు

- ప్రస్తుత పాట కాలపరిమితి ముగిసే లోపే (2 నెలలు) వేలం పాటల నిర్వహణ ప్రక్రియను ప్రారంభించాలి.
- 15 రోజుల ముందుగానే వేలం పాటల నిర్వహణ నోటీసు ప్రకటించాలి.
- వేలం పాటలు నిర్వహించిన మరుసటి రోజు సెలవు దినం కాకుండా జాగ్రత్త వహించాలి.
- ధరావత్తును నగదు లేదా డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో స్వీకరించవచ్చు.
- వేలం పాట కాలపరిమితి ప్రారంభానికి ముందే అగ్రిమెంట్ పూర్తయ్యేటట్టు చూసుకోవాలి

# కొనసాగింపు...

- అవసరమైన సందర్భాలలో పోలీసు బందోబస్తు తీసుకోవాలి.

---

- వేలం పాటను నిర్ణీత ధర నుండి ప్రారంభించినప్పటికీ, పాట పాడుటకు పాటదారులు ముందుకు రానప్పుడు వారు పాటలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలి.
- పాట దారులు సిండికేట్ గా ప్రమాదం ఉంది కాబట్టి పంచాయతీ ఆదాయానికి ఎటువంటి నష్టం రాకుండా జాగ్రత్తలు వహించాలి.
- వేలం పాటకు హాజరైన అందరి సంతకాలను తీసుకోవాలి

# కొనసాగింపు...

- గ్రామపంచాయతీ నిర్ణయించిన, మార్కెట్లో వసూలు చేయదగిన రేట్లను అందరికీ కనిపించేలా బోర్డు పెట్టించాలి.
- ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి గ్రామ పంచాయతీ నిర్ణయించిన మార్కెట్ రేట్లను సవరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలి.
- పాటదారు తరపున రుసుములు వసూలు చేసేవారికి పంచాయతీ కార్యదర్శి గుర్తింపు కార్డులను జారీ చేయాలి.
- గ్రామ పంచాయతీ నందు నమోదు చేసిన రశీదు పుస్తకాలు మాత్రమే ఉపయోగించేలా చూడాలి.

ఈ అంశం విషయమై సందేహాలకు దిగువ తెల్పిన ఫ్యాకల్టీని సంప్రదించగలరు

జి. రాజ్యలక్ష్మి - 7901004523 (కర్నూలు, చిత్తూరు, అనంతపురము, కడప)

జి. సత్యవాణి – 9505504256 (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లా)

సి.హెచ్. బాల వసుధర్ – 7780396421 (కృష్ణ, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు)


ధన్యవాదాలు